జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
## ఖమ్మం
బుధవారం | 18 | మార్చి | 2026 ◆ పేజీలు : 4




## వైరా మున్సిపాలిటీని పరిశుభ్రంగా మారుస్తున్న - చైర్ పర్సన్, వైస్ చైర్మన్

- ప్రజా ప్రతినిధులు తమ పనితీరుతో ప్రశంసలు పొందుతు న్నారు
- 9వ వార్డు ఇందిరమ్మ కాలనీకి ఆనుకొని ఉన్న కుడి కాలువ నీట్.. చూపరులను ఆకట్టుకుంటుంది



**ఖమ్మం వైరా మార్చి 17 ప్రజాజ్యోతి** వైరా పురపాలక పరిధిలోని తొమ్మిదో వార్డులో భాగమైన ఇందిరమ్మ కాల నీకి అనుకొని ప్రవహిస్తున్న కుడి కాలువ చుపరులను ఆకట్టుకుం టుంది. గతంలో పిచ్చి మొక్కలతో జంగిల్ లాగా ఉన్న పంటకాలువని ఇరువైపులా మిగతా 2 లో...



2 లో..

# పరీక్షలు జీవితానికి ఆరంభం మాత్రమే..
# అంతం కాదు...!

నేటి పోటీ ప్రపంచంలో పరీక్షలు అనగానే విద్యార్థులు,తల్లిదండ్రులు తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్నారు. మార్కులే ప్రామాణికంగా భావిస్తూ, ఆశించిన ఫలితాలు రాకపోతే ప్రాణాలు తీసుకోవడం వంటి అనాలోచిత నిర్ణయాలకు విద్యార్థులు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉంది.

● ఖమ్మం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి



## రెప్పపాటు లో తప్పిన ప్రమాదం...!

- ఒక్క అడుగు తేడాతో పెచ్చులూడిన పై కప్పు

**నేలకొండపల్లి, మార్చి 17 ప్రజా జ్యోతి:** ఒకే ఒక్క అడుగు బయటకు పడటంతో ఒక్కసారిగా పై కప్పు పెచ్చులూడి పడ్డాయి. దీంతో పెను ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. బాధితుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని మంగాపురంతండా కు చెందిన తేజావత్ కోటేశ్వరరావు ఇంటి పై కప్పు శిధిలావస్థలో ఉండటంతో పై పెచ్చులూడి పడ్డాయి. మంగళవారం ఉదయం కోటేశ్వరరావు సతీమణి బుజ్జి భర్త కోటేశ్వరరావు కు భోజనం పెట్టేందుకు ఇంట్లో కి వెళ్లి అన్నం పెట్టుకుని ఒకే ఒక్క అడుగు బయటకు పడింది. అంతే ఒకేసారి భారీ శబ్దం వచ్చింది. ఇంటి పై కప్పు · పెద్ద ఎత్తున పెచ్చులూడి పడ్డాయి. పెద్ద పెచ్చులు ఊడి పడటంతో ఉలిక్కిపడి బాధితురాలు

మిగతా 2 లో...

## శ్రీ ఆదర్శ విద్యార్థికి జవహర్ నవోదయలో సీటు



**చింతకాని, మార్చి 17 (ప్రజాజ్యోతి ):** చింతకాని మండలం నాగులవంచ శ్రీ ఆదర్శ హై స్కూల్ లో ఐదవ తరగతి చదువుతున్న లింగం భువనేశ్వరి జవహర్ నవోదయలో సీటు సాధించింది. జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షలు దేశవ్యాప్తంగా డిసెంబర్ 13న జరిగాయి. ఈరోజు పరీక్ష ఫలితాలు వెలుబడ్డాయి. ఈ పరీక్షలో లింగం భువనేశ్వరి అత్యంత ప్రతిభ కనపరిచి 88.75 మార్కులతో జవహర్ నవోదయ విద్యాలయంలో సీటు సాధించింది. భువనేశ్వరి తండ్రి లింగం కొండలరావు నాగులవంచలో ఓ ఎరువుల దుకాణంలో పనిచేస్తున్నాడు. ఈ సందర్భంగా విద్యార్థినిని పాఠశాల మేనేజ్మెంట్ , ఉపాధ్యాయులు అభినందించారు.

## డ్వాక్రా మహిళా సంఘాల డబ్బులు స్వాహ చేసిన గ్రామ దీపిక



**ఖమ్మం వైరా మార్చి 17 ప్రజా జ్యోతి** డ్వాక్రా మహిళల డబ్బులను గ్రామ దీపిక కాజేసిన విషయం మంగళవారం ఆలస్యంగా తెలిసింది. వైరా మున్సిపాలిటీ పరిధిలోని డ్వాక్రా మహిళా సంఘాల గ్రూప్ సభ్యులు వద్దనుండి డబ్బులు వసూలు చేసి బ్యాంకుకు చెల్లించకుండా సొంత అవసరాలకు వాడుకున్న గ్రామదీపిక ఆదూరి సమాధానం పరిధిలో

మిగతా 2 లో...

## నవోదయ పాఠశాలలో మోక్షిత్‌కు అవకాశం



**కల్లూరు మార్చి 17 : ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లా పాలేరు నవోదయ పాఠశాలలో ఆరవ తరగతి ప్రవేశ పరీక్షల్లో మోక్షిత్ నాయక్ విద్యార్థికి అవకాశం దక్కింది. కల్లూరు మున్సిపాలిటీలోని శ్రీ గాయత్రి కోచింగ్ సెంటర్‌లో విద్యాభ్యాసం చేస్తున్న మోక్షిత్, కేంద్ర ప్రభుత్వ విద్యా సంస్థ జవహార్ విద్యా సమితి నిర్వహించిన ప్రవేశ పరీక్షల్లో ఉత్తీర్ణుడయ్యాడు. పాలేరు నవోదయ పాఠశాలలో సీటు సాధించిన విద్యార్థి మోక్షిత్ నాయక్ కు, తల్లిదండ్రులకు శ్రీ గాయత్రి కోచింగ్ సెంటర్ అధినేత గునుకుల ఈశ్వర్రావు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు. మోక్షిత్‌కు పాలేరు నవోదయ పాఠశాలలో అవకాశం దక్కడం సంతోషకరమని, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## డ్వాక్రా మహిళా సంఘాల డబ్బులు స్వాహ చేసిన గ్రామ దీపిక

(మొదటి పేజీ తరువాయి...)

సుమారు 15 సంఘాలు ఉన్నాయి. సంఘాల నుండి వసూలు చేసిన డబ్బుని కాజేసినట్టు తెలిసింది. విషయం తెలుసుకున్న డ్వాక్రా మహిళలు ఆవిడతో వాగ్వాదానికి దిగి నిలదీశారు. గత కొన్ని రోజులుగా గ్రామదీపిక మీద అనుమానం వచ్చిన ఒక మహిళా సంఘం సభ్యురాలు బ్యాంకుకు వెళ్లి స్టేట్మెంట్ తీసుకోవడంతో మోసం చేసిందని స్థానిక పోలీస్ స్టేషన్లో సమాచారం ఇవ్వడంతో నిందిత మహిళపై తగు చర్యలు తీసుకోవడానికి పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు.

## వైరా మున్సిపాలిటీని పరిశుభ్రంగా మారుస్తున్న - చైర్ పర్సన్, వైస్ చైర్మన్

(మొదటి పేజీ తరువాయి...)

నీటుగా చేయడంతో అందంగా పారుతున్న నీటి దృశ్యం చూపరులను ఆకట్టుకుంటుంది. కాలువ అందాన్ని మంగళవారం ప్రజా జ్యోతి తన కెమెరాలో బంధించింది. 99 రోజుల ప్రజా ప్రగతిలో భాగంగా మున్సిపాలిటీని నీట్ అండ్ క్లీన్ చేస్తున్నారు. కొత్తగా ఏర్పడిన పాలకవర్గం మనసుపెట్టి పని చేస్తున్న విధానాన్ని ప్రజలు గతంతో పోలుస్తూ చర్చించుకుంటున్నారు. చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ, వైస్ చైర్మన్ కట్ల సంతోష్ పురపాలక ప్రతినిధులు కావడం ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.


## రెప్పపాటు లో తప్పిన ప్రమాదం...!



(మొదటి పేజీ తరువాయి...)

భయంతో పరుగులు తీసింది. రెప్పపాటులో 'ప్రమాదం నుంచి తప్పించుకున్నారు. పెచ్చులు ఇంట్లో సామాన్లు పై పడటంతో అవి దెబ్బతిన్నాయి. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న కోటేశ్వరరావు అప్పటి వరకు ఇంట్లో ఉన్నాడు. కాసేపు బయట ఉందామని అప్పుడే బయటకు వెళ్లాడు. ఆయన కు భోజనం తెచ్చేందుకు వెళ్లిన సమయంలోనే ఈ ప్రమాదం జరిగింది. లేకుంటే పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.





# పరీక్షలు జీవితానికి ఆరంభం మాత్రమే..

# అంతం కాదు...!

**నేటి పోటీ ప్రపంచంలో పరీక్షలు అనగానే విద్యార్థులు, తల్లిదండ్రులు తీవ్రమైన ఒత్తిడికి లోనవుతున్నారు. మార్కులే ప్రామాణికంగా భావిస్తూ, ఆశించిన ఫలితాలు రాకపోతే ప్రాణాలు తీసుకోవడం వంటి అనాలోచిత నిర్ణయాలకు విద్యార్థులు పాల్పడుతున్నారు. ఈ నేపథ్యంలో సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆలోచించాల్సిన అవసరం ఉంది.**

● ఖమ్మం జిల్లా ప్రతినిధి, ప్రజాజ్యోతి



చదువు లక్ష్యం జ్ఞానం.. ఉద్యోగం మాత్రమే కాదు చదువుకున్న ప్రతి మనిషి కచ్చితంగా ప్రభుత్వ లేదా కార్పొరేట్ ఉద్యోగం చేయాలనే నియమం ఎక్కడా లేదు. చదువు అనేది కేవలం ఉపాధి కోసం మాత్రమే కాదు, అది మన జ్ఞానోదయానికి, విచక్షణ జ్ఞానానికి మరియు తెలివితేటలను పెంపొందించుకోవడానికి ఉపయోగపడాలి. ఒక వ్యక్తిని ఉత్తమ పౌరుడిగా తీర్చిదిద్దేదే నిజమైన విద్య. కేవలం ర్యాంకుల కోసం పాకులాడటం చదువు అసలు ఉద్దేశ్యాన్ని దెబ్బ తీస్తోంది.తల్లిదండ్రుల బాధ్యత కీలకం పరీక్షల సమయంలో పిల్లలపై అతిగా ఒత్తిడి తీసుకురావడం తల్లిదండ్రులు మానుకోవాలి. పిల్లల మార్కులను ఇతరులతో పోల్చకండి.పరీక్షల్లో ఫెయిల్ అయితే జీవితం కోల్పోయినట్లుగా ప్రవర్తించకండి. పిల్లలకు కావాల్సింది మీ ఆస్తులు కాదు, మీరిచ్చే మనోధైర్యం.నువ్వు ఓడిపోయినా మేము నీ వెంటే ఉన్నాము"అనే భరోసా పిల్లలను గొప్ప విజయాల వైపు నడిపిస్తుంది.డిగ్రీలు లేని మహానుభావులు ఎందరో! ప్రపంచ చరిత్రను గమనిస్తే, గొప్ప మహానుభావులు అందరూ కేవలం పరీక్షల్లో టాపర్లుగా నిలిచిన వారు కాదు. చదువు మధ్యలో ఆపేసిన వారు, పాఠశాల ముఖం చూడని వారు కూడా ప్రపంచాన్ని శాసించే స్థాయికి ఎదిగారు. వారిలోని పట్టుదల, సృజనాత్మకత వారిని ఉన్నత శిఖరాలకు చేర్చాయి. పరీక్షల్లో ఫెయిల్ అవ్వడం అంటే జీవితంలో ఓడిపోవడం కాదు,మరో కొత్త మార్గాన్ని వెతుక్కోవడానికి వచ్చిన అవకాశం అని గుర్తించాలి. ఆత్మహత్య పరిష్కారం కాదు జీవితం అనేది దేవుడు ఇచ్చిన ఒక గొప్ప వరం. ఒక చిన్న పరీక్ష పేపర్ మీ భవిష్యత్తును నిర్ణయించలేదు. ఫెయిల్ అయితే మళ్ళీ రాసుకోవచ్చు, కానీ ప్రాణం పోతే తిరిగి రాదు.అపజయం అనేది విజయానికి మొదటి మెట్టు. ఆత్మహత్య అనేది పిరికితనం మాత్రమే. ధైర్యంగా నిలబడి పోరాడటమే నిజమైన విద్యార్థి లక్షణం.విద్యార్థులారా, మీ కలలు పరీక్షల కంటే పెద్దవి. తల్లిదండ్రులారా, మీ పిల్లల ప్రాణం మార్కుల కంటే విలువైనది. పరీక్షలను ఒక పండుగలా ఎదుర్కోండి, భయంలా కాదు. సమాజం కూడా విద్యార్థులపై అనవసర ఒత్తిడిని తగ్గించి, వారిలోని నైపుణ్యాలను ప్రోత్సహించాలని కోరుతున్నాము.

## హవేలీ పోలీస్ స్టేషన్లో అక్రమార్కులపై కేసు నమోదు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖానాపురం హవేలీ పోలీస్ స్టేషన్ ఇన్స్పెక్టర్ , ఖమ్మం అర్బన్ పరిధిలోని వెలుగు మట్ల రెవెన్యూ ప్రాంతంలోని భూదాన్, ప్రభుత్వ భూములపై అక్రమ వ్యాపారాల కు, ఆక్రమణలకు పాల్పడిన పై ఖానాపురం హవేలి పోలీస్ స్టేషన్ నందు కేసులు నమోదు చేయనైనాది. అదే విధముగా ఖమ్మం జిల్లా లోని వివిధ పోలీస్ స్టేషన్ ల లోను కేసులు నమోదు చేయనైనాది. అట్టి కేసు లోని ముద్దాయి లను కొందరిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండు కు పంపానైనది ఇట్టి నేరము ల లో పాల్గొనిన ముద్దాయి లు గ్యాంగ్‌గా ఏర్పడి, తాము ఒపీడీర్ సభ్యులము అని వెలుగు మట్ల భూదాన్ భూములను అమ్మకానికి చూపించి మోసం చేశారు. ఈ చర్యల వల్ల అనేక మంది ఇల్లు లేని బాధితుల బారి మొత్తము లో డబ్బులు ఇచ్చినారు ఇట్టి డబ్బులను వివిధ రకాల బ్యాంక్ ల ద్వారా అనధికారిక లావాదేవీలు జరిపినారు అట్టి కేసు ల లో దర్యాప్తు లో భాగంగా అట్టి బ్యాంక్ అకౌంటు లను ఖానాపురం హవేలి పోలీస్ ఫ్రీజ్ చేయుటకు అట్టి బ్యాంక్ వారికి సిఫార్సు చేయనినది. దీనికి సంబందించి మూడు బ్యాంక్ అకౌంటు లను హోల్డ్ చేశారు. ఈ రోజు ఈ కేసులకు సంబందించిన ముద్దాయి ల చేతిలో మోసపోయిన భూధాన్ బాదితులు తొమ్మిది మంది మరియు చిర్రా చంద్రకళ, చిర్రా గీతాంజలి, నకుతాలి పుల్లమ్మ, కందగట్ల పాపయ్య, అను బాదితురలు దగ్గర తల మూడున్నర లక్షలు చొప్పున అనగా పద్నాలుగు లక్షల రూపాయలు ఇట్టి మోసాగల చేతులో మోసపోయినట్టు గా ఖమ్మం అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ ని కలిసి ధరఖాస్తు ఇవ్వనయినది. వారి వద్ద వున్న రసీదులను పరిశీలించగా అవి భూదాన్ వినోబాబవే వెల్ఫేర్ సొసైటీ పేరుతో, యూ .సి .సి .ఆర్ .ఐ (ఎం – యల్ ) పార్టీ పేరుతో వాటిపై పి . అరవింద్ పేరుతో ప్రింట్ చేయబడి వున్నవి అయితే ఇట్టి ప్రింట్ చేయబడి వున్న రసీదులు పొలబోయిన ముత్తయ్య దూరదేశపూర్వకం గా అమాయక ప్రజలను మోసం చేయాలనే ఉద్దేశం తో తాను అట్టి పేరు పై రసీదులు ఇచ్చినాడు అని తెలనైనది. అంతేకాక ఇట్టి భూదాన్ భూములలో స్థలాలు ఇస్తామని ఫ్లెక్సీ మరియు ఫోటో గ్రాఫర్ లను వారి కార్యక్రమాలకు ఉపయోగించుకునారు. మాటలకు ప్రలోభ పడి చెప్పినట్లు గా వ్యవహరించినారు ఇట్టి విషయం పై దర్యాప్తు నిర్వహించబడుతునది అదే విదముగా ఇట్టి భూదాన్ కేసులలో ప్రత్యక బృందాలతో దర్యాప్తు చేపట్టనైనది. ఈ విధముగా మోసగించిన డబ్బుతో వారు వారి స్వంత ఖర్చులకు మరియు అవసరాల కు వాడినారు. పై విదముగా అమాయక ప్రజలను ప్రేరేపించి వారిని ఆశ పెట్టి భూదాన్ భూముల్లో గృహ స్థలాలు ఏర్పాటు చేస్తామని చెప్పి బాదితుల వద్ద డబ్బులు వసూలు చేశారు అని తెలినది.

# తిరుమలాయపాలెం మండలంలో రంజాన్ తోఫా కిట్లపై వివాదం

- ముస్లిం కుటుంబాల్లో ఉద్రిక్తత
- దమ్మాయిగూడెం గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా పంపిణీ చేసిన తోఫా కిట్లు వివాదానికి దారితీ శాయి





**తిరుమలాయపాలెం మండలం 17 మార్చి (ప్రజా జ్యోతి)**
ఖమ్మం జిల్లా, తిరుమలాయపాలెం మండలం దమ్మాయిగూడెం గ్రామంలో రంజాన్ పండుగ సందర్భంగా పంపిణీ చేసిన తోఫా కిట్లు వివాదానికి దారితీశాయి. గ్రామంలోని ముస్లిం కుటుంబాల మధ్య ఈ కిట్ల పంపిణీపై తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతూ, చిన్న పాటి గొడవలు చోటుచేసుకున్నాయి. గ్రామంలో సుమారు 70 ముస్లిం కుటుంబాలు నివసిస్తున్నప్పటికీ, కేవలం 23 రంజాన్ తోఫా కిట్లే అందుబాటులోకి రావడం సమస్యకు మూల కారణంగా మారింది. ఈ కిట్లను ఎలా పంపిణీ చేయాలనే అంశంపై మజీద్ కమిటీ సభ్యులు సమావేశమై, వృద్ధులు, ఒంటరి మహిళలు, అత్యవసర పరిస్థితుల్లో ఉన్న కుటుంబాలకు ప్రాధాన్యం ఇవ్వాలని నిర్ణయించారు. ఈ మేరకు వారు కిట్లను పంపిణీ చేయడం ప్రారంభించారు.అయితే కిట్లు అందని ఇతర కుటుంబాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. "ఇస్తే అందరికీ సమానంగా ఇవ్వాలి, లేకపోతే ఎవరికీ ఇవ్వకూడదు" అంటూ కొందరు గ్రామస్తులు అభ్యంతరం వ్యక్తం చేశారు. పరిస్థితిని చక్కదిద్దేందుకు కమిటీ సభ్యులు ఎంత ప్రయత్నించినా, కొంతమంది వినకుండా వాగ్వాదానికి దిగినట్లు సమాచారం. కొందరు దుర్భాషలాడుతూ అసహనంతో అక్కడి నుంచి వెళ్లిపోయిన ఘటన చోటుచేసుకుంది.ఈ సంఘటనపై గ్రామంలోని ముస్లిం పెద్దలు ఆందోళన వ్యక్తం చేశారు. రంజాన్ వంటి పవిత్ర పండుగ సమయంలో ఇలాంటి వివాదాలు ముస్లిం సమాజ ఐక్యతకు భంగం కలిగిస్తాయని వారు పేర్కొన్నారు. సరిపడా కిట్లు లేకుండా పంపిణీ చేయడం వల్ల ఇలాంటి పరిస్థితులు వస్తాయని, భవిష్యత్తులో అందరికీ సరిపడే విధంగా కిట్లను ఏర్పాటు చేయాలని కోరుతున్నారు."70 కుటుంబాలకు కేవలం 23 కిట్లు ఇవ్వడం ఎలా న్యాయం అవుతుంది? ఈ విధంగా పంపిణీ చేస్తే ఎవరికీ సంతృప్తి ఉండదు" అని గ్రామస్తులు అభిప్రాయం వ్యక్తం చేశారు. అవసరమైతే కిట్లు ఇవ్వకపోయినా పరవాలేదు కానీ, ఇస్తే మాత్రం అందరికీ సరిపడా ఇవ్వాలని వారు సూచించారు.ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉండగా, ముఖ్యంగా స్థానిక నియోజకవర్గానికి చెందిన నాయకత్వం ఉన్నప్పటికీ ఇంత తక్కువ కిట్లు రావడం బాధాకరమని గ్రామ ముస్లింలు చర్చించుకున్నారు. భవిష్యత్తులో ఇలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రభుత్వం మరియు ప్రజాప్రతినిధులు ప్రత్యేక దృష్టి సారించాలని కోరుతున్నారు.ఈ ఘటన ప్రస్తుతం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. సంబంధిత అధికారులు స్పందించి, సమస్యను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేత



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి:** మండలంలోని మద్దివారి గూడెం గ్రామానికి చెందిన మందాటి కృష్ణారెడ్డి కి మంజూరైన రూ.7500, గోళ్ళపాడు గ్రామానికి చెందిన చామకూరి రత్నం కు మంజూరైన రూ.9000 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సీపీఎం ఖమ్మం రూరల్ మండల కార్యదర్శి వడ్లమూడి నాగేశ్వరరావు మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు.నాగేశ్వరరావు మాట్లాడు తూ...బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు సిపార్సు మేరకు సీపీఎం జిల్లా నాయకులు సుదర్శన్ రెడ్డి సహకారంతో చెక్కులు మంజూరైనట్లు తెలిపారు.నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడమే సీపీఎం ధ్యేయమన్నారు.

# మట్టా ను కలిసిన డిఎల్ఆర్ ఇంచార్జ్ మురళి,సుభాని



**సత్తుపల్లి మార్చి17(ప్రజా జ్యోతి)**ఇటీవల సింగరేణి డి ఎల్ ఆర్ ఇన్చార్జిగా నియమితులైన మురళీకృష్ణ, సుభాని రాష్ట్ర సీనియర్ కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్ ను మంగళవారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. మినిమం వేజెస్, చైర్మన్,సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, సత్తుపల్లి ఏరియా వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వరరావు ఆదేశాలు మేరకు మట్టా ను కలవడం జరిగింది. ఈ సందర్భంగా మట్టా ను శాలువాలతో సత్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ మాపై నమ్మకంతో ఇంత మంచి పదవి అప్పజెప్పినందుకు, డిఎల్ఆర్ కార్మికులకు ఎల్లప్పుడూ అండగా ఉంటూ, భవిష్యత్తులో వారికి చేదోడుగా,వాదోడుగా ఉంటూ,జీతాలు విషయంలో మంచి జీతాలు ఇప్పించేందుకు కృషి చేస్తామని, గతంలో కూడా సింగరేణి లాభాల వాటలో బోనస్ ఇచ్చిన ఘనత దక్కిందని, అదే బాటలో ఇస్తామని డిఎల్ఆర్ కార్మికులకు అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో సురేష్,హరి,ప్రసాద్, రామకృష్ణ తదితరులున్నారు.

# ఇచ్చిన హామీలకోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి

- కారేపల్లిలో సంక్షేమ పథకాల అభిప్రాయసేకరణ



**కారేపల్లి, మార్చి 17, ప్రజా జ్యోతి:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన హామీల అమలు కోసం బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి లో మంగళవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సంక్షేమ పథకాల అమలు తీరుపై ప్రజాభిప్రాయ సేకరణ చేశారు. ఈసందర్భంగా కొండబోయిన నాగేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి ఆరు గ్యారెంటీ హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం మరిచిందన్నారు. ప్రస్తుతం జరుగుతున్న రాష్ట్ర అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో సంక్షేమ పథకాల అమలుకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. మహిళలకు నెలకు రూ.2500, వఅద్ధాప్య వితంతు పెన్షన్ రూ.4వేలు వికలాంగులకు రూ. 6వేలు, కల్యాణలక్ష్మి షాదీ ముబారక్ రూ.లక్ష తో పాటు తులం బంగారం, సబ్సిడీ గ్యాస్ సిలిండర్ రూ.500, వ్యవసాయ కూలీలకు ఏడాదికి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా క్రింద రూ.12వేలు, రైతులకు రుణమాఫీ తో పాటు పెండింగులో ఉన్నరైతు భరోసా విడుదల చేయాలన్నారు. అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, నిరుద్యోగులందరికీ ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనకు, విద్యా,వైద్య రంగాన్ని మెరుగుపరచటం ద్వారా ప్రజల అభిమానాన్ని చూరగోనాలని సూచించారు. ప్రభుత్వ కార్యక్రమాల్లో కీలక భూమిక పోషిస్తున్న స్కీమ్ వర్కర్ పర్మినెంట్ చేసి కనీస వేతనం అమలు చేయాలన్నారు. ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలంటే బడ్జెట్‌లో నిధులు కేటాయించి నిజాయితీకి కట్టుబడాలన్నారు. హామీలు వేగవేతకు ప్రయత్నిస్తే ప్రజలను సమీకరించి ఆందోళన చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) కమిటీ మండల నాయకుల ముండ్ల ఏకాంబరం, కొండబోయిన ఉమావతి, తలారి దేవ ప్రకాష్, అన్నారపు కఅష్ణ, పాసిని నాగేశ్వరరావు, కరకపల్లి రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

# కోట మైసమ్మ జాతర మహోత్సవం



**కామేపల్లి ప్రజా జ్యోతి** కామేపల్లి మండలం కొత్త లింగాల వేంచి ఉన్న శ్రీ కోట మైస మ్మ అమ్మ వారి జాతర నేటి బుధవారం నుండి మూడు రోజుల పాటు ఘనంగా ఉగాది పండుగ మహోత్సవం నిర్వహిస్తున్నామని ఆలయ అధికారి శ్రీ వేణు గోపాలచారి ఏర్పాట్లు పూర్తి చేసినట్టు తెలిపారు ఈ జాతరలో భాగంగా విఘ్నేశ్వర పూజ అభిషేకాలు కుంకుమ పూజలు నిర్వహిస్తామని ఈ జాతర సందర్భంగా తెలిపారు ఉగాది సందర్భంగా కోట మైసమ్మ జాతరను ప్రజలు భక్తిశ్రద్ధలతో అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పేర్కొన్నారు.

# తీగల బంజర పంచాయతీ ప్రజలకు వైద్య పరీక్షలు



**ఖమ్మం వైరా మార్చి 17 ప్రజా జ్యోతి** కొణిజర్ల మండల పరిధిలోని తీగల బంజర గ్రామపంచాయతీలో మంగళవారం ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. పంచాయతీ బోర్డు సర్పంచ్ నునావత్ శ్రీను ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య పరీక్షల్లో ప్రజలు పాల్గొని తమ ఆరోగ్యాలను పరీక్షించుకున్నారు. 60 మంది రోగులకు వైద్య సేవలు అందించడంతో పాటు కావలసిన మందుల్ని ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సర్పంచ్ శ్రీను మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా ప్రగతిలో భాగంగా ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించామని కావలసిన మందులు కూడా ఇవ్వటం జరిగిందన్నారు నిష్ణాతులైన డాక్టర్లచే పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. 60 మందికి ఉచితంగా మందులు కూడా సరఫరా చేశామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది డాక్టర్లు నర్సులు పాల్గొన్నారు.

# రంజాన్ తోఫా అందించిన భూక్య సురేష్ నాయక్



**ఖమ్మం రూరల్ ప్రజా జ్యోతి :** పవిత్ర రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభు త్వం ముస్లిం మైనార్టీలకు అందిస్తున్న రంజాన్ తోఫా పంపిణీ కార్యక్రమం ఖమ్మం రూరల్ మండలం ఎదులాపురం మున్సిపాలిటీ పరిధిలో 30వ డివిజన్ వరంగల్ క్రాస్ రోడ్ లోని మదర్ థెరిసా కాలనీలో భూక్య సురేష్ నాయక్ పలు కుటుంబాలకి రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతూ తోఫా కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆత్మ కమిటీ డైరెక్టర్ ఎన్.పి చారి, మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు గణపరపు మధు, భద్ర, చారి తదితరులు పాల్గొన్నారు.

# వేంసూరులో జి పి కార్మికుల అరెస్టులు



**వేంసూరు,మార్చి17(ప్రజాజ్యోతి )**మంగళవారం హైదరాబాద్ లోని ఇందిరా పార్క్ లో సీఐటీయూ ఆధ్వర్యంలో తలపెట్టిన గ్రామ పంచాయతీ కార్మికుల మహాధర్నా కు వెళ్లకుండా ఖమ్మంజిల్లా వేంసూరు పోలీసులు ముందస్తుగా ప్రివెంట్ అరెస్టులు చేశారు.అరెస్టులతో ఉద్యమాలను ఆపలేరని, ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే సమస్యలు పరిష్కారం చేయాలని సీఐటీయూ మండల కార్యదర్శి మల్లూరు చంద్రశేఖర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అరెస్టయిన వారిలోసుధాకర్,సుందరం,కుమారస్వామి,రాము,లక్ష్మీనారాయణలు వున్నారు

# 5 వ 6వ వార్డుల్లో పర్యటించిన చైర్మన్ మోహన్ నాయక్

- చైర్మన్ సత్కరించిన వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి





**కల్లూరు మార్చి 17 ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపాలిటీ కేంద్రంలో గంగాదేవన బోయినపల్లి, వాచ్య నాయక్ తండ 5వ,6వ వార్డుల్లో మీకోసం మీ చైర్మన్ కార్యక్రమంలో మంగళవారం పర్యటించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఐదో వార్డు ఆరవ వార్డులో పర్యటించి సమస్యలను గుర్తించి అతి త్వరలో సమస్యలన్నిటినీ పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధారావత్ మోహన్ నాయక్. అనంతరం పుర చైర్మన్ మోహన్ నాయక్ ను ఐదో వార్డ్ కౌన్సిలర్ బానోతు మారోని పంతులను వైస్ చైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి కుటుంబ సభ్యులు తో కలిసి ఘనంగా పట్టు వస్త్రాలతో సన్మానించారు. ఈ పర్యటన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నోటి కృష్ణారెడ్డి, బానోతు చందు నాయక్, కర్ణాటక కనికి రెడ్డి, బానోతు లక్ష్మణ్, ఈదర మారేశ్వరరావు, జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు ధారావత్ రవికుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఏసి రిఫ్రిజిరేటర్ వితరణ



**కారేపల్లి, మార్చి 17, ప్రజా జ్యోతి:** జామే మస్జిద్ కారేపల్లి యందు సింగరేణి మండల కేంద్రమైన కారేపల్లి గ్రామానికి చెందిన దివంగత రైల్వే ఎంప్లాయ్ షేక్ సర్దార్ జ్ఞాపకార్థం సుమారు 60 వేల రూపాయల విలువగల ఏసి రిఫ్రిజిరేటర్ ను మస్జిద్ కొరకు వారి కుమారులు షేక్ సద్దాం, ఆజం, కుటుంబ సభ్యులు మంగళవారం వితరణ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో జామే మస్జిద్ అధ్యక్షులు షేక్ మునీరుద్దీన్ పటేల్, ఉపాధ్యక్షులు షేక్ షఫీ, షేక్అబ్దుల్ మతిన్, యాకుబ్ పాషా, షేక్ జహీర్,షేక్ జావీద్,మొహమ్మద్ రెహమాన్ ఫిరోజ్ (బూది) షేక్ రియాజ్, షేక్ జాఫర్,మహబూబ్ పాషా, షేక్ యాకుబ్,ఇస్మాయిల్ అతీ క్ తదితరులు పాల్గొన్నారు.

# శివాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలో పాల్గొన్న పెడకంటి

- దేవాలయ ధ్వజస్తంభానికి రూ 25,000 వితరణ



**కల్లూరు మార్చి 17 ప్రజా జ్యోతి** కల్లూరు మున్సిపల్ పట్టణంలో పెద్ద చెరువు కట్టపై ఉన్న శివాంజనేయ స్వామి దేవాలయ ధజస్తంభానికి వితరణగా బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు మాజీ శాసనసభ్యులు సండ్రా వెంకట వీరయ్య అనుచరులు న్యూ ప్రతాప్ ల్యాబ్ అధినేత 18వ వార్డు కౌన్సిలర్ పెడకంటి రామకృష్ణ మిత్రులతో సహా శివాంజనేయ స్వామిని దర్శించుకున్నారు. మంగళవారం శివాంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం దేవాలయ ధ్వజస్తంభానికి 25,000 వేల రూపాయలు ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు. పట్టణానికి చెందిన కొటికలపూడి కళ్యాణ కిషోర్ దేవాలయ ధ్వజస్తంభానికి తనవంతుగా 10,000 రూపాయలు వితరణ చేశారు. కౌన్సిలర్ పెడకంటి మాట్లాడుతూ స్వామివారిని మిత్రులతో కలిసి సందర్శించుకుని దేవాలయ ధ్వజస్తంభానికి తన వంతు సహాయం చేసినందుకు సంతోషంగా ఉందని తెలియజేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు పెడకంటి, కొటికలపూడి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటేపల్లి రజనీకాంత్, గుగులోత్ బాలు సందీప్, ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు, బయ్యారపు నరేంద్ర, వలసాల సత్యనారాయణ రావు, మోహనరావు, రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భీమవరం పాఠశాల వార్షికోత్సవం



**వేంసూర్ మార్చి 17 ప్రజాజ్యోతి** వేంసూరు మండల భీమవరం ప్రాథమికోన్నత పాఠశాల వార్షికోత్సవాన్ని మంగళవారం నాడు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల విద్యాధికారి చలంచర్ల వెంకటేశ్వరరావు గ్రామ సర్పంచ్ వంట్ల రమేష్ కందుకూరు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బొంతు శ్రీనివాసరావు పాల్గొన్నారు.ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మండల విద్యాధికారి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అనేక సౌకర్యాలతో పాటు నాణ్యమైన ఉచిత విద్యను అందించడం జరుగుతుందని కావున విద్యార్థుల తల్లిదండ్రులు గ్రామంలోని బడి ఈడు పిల్లలను పాఠశాలల్లో చేర్పించేలా ప్రయత్నం చేయాలని పిలుపునిచ్చారు. గ్రామ సర్పంచ్ వంట్ల రమేష్ మాట్లాడుతూ విద్యార్థులకు మౌలిక వసతులను కల్పించుటకు తమ వంతు సహకారాన్ని అందిస్తానని అన్నారు.ఈ సందర్భంగా రక్షిత మంచినీటి సదుపాయాన్ని పాఠశాలలో ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లింగమొల్ల జయప్రద మాట్లాడుతూ విద్యార్థులు చదువులలో మరింతగా రాణించేందుకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న వంట్ల రాంబాబు మాట్లాడుతూ ప్రతి వార్డ్ నుండి నలుగురు విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించేలా గ్రామస్తులమైన మేము బాధ్యత తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి చీకటి చైతన్య కందుకూరు కాంప్లెక్స్ సెక్రెటరీ ఎన్ సోమేశ్వరరావు మండల నోడల్ అధికారి ఉప్పల సత్యనారాయణ ఉప సర్పంచ్ కొండపల్లి రాంబాబు వార్డ్ మెంబర్ పర్సా లిల్లీ ఉపాధ్యాయులు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని అలరించాయి.

# రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చని హామీలను వెంటనే అమలు చేయాలి

- బిజెపి ఆధ్వర్యంలో రెవెన్యూ ఇన్స్పెక్టర్ కు వినతి పత్రం అందజేత.



**వేంసూరు, మార్చి 17 ప్రజాజ్యోతి** మండల కేంద్రమైన వేంసూర్ లోని తాసిల్దార్ కార్యాలయం వద్ద మండల బిజెపి అధ్యక్షులు గొర్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం నెరవేర్చని హామీలను వెంటనే అమలు చేయాలని కోరుతూ రెవిన్యూ ఇన్స్పెక్టర్. ప్రసన్న కుమార్ కు వినతిపత్రాన్ని అందజేశారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను అన్నిటినీ అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఏ ఒక్క హామీ అమలు చేయలేదని వారు ఆరోపించారు. యువతకు నిరుద్యోగ భృతి, వృద్ధాప్య వితంతువు, దివ్యాంగుల పెన్షన్లు, కళ్యాణ్ లక్ష్మి మరియు గృహ నిర్మాణాలు, రైతులకు రైతు భరోసా పూర్తిస్థాయిలో అందించలేకపోవడం, అదేవిధంగా భూ సమస్యల పరిష్కారం చేయడంలో ప్రభుత్వం విఫలమైందని వారు విమర్శించారు. నేటి వరకు పెన్షన్లు అమలు చేయలేదని వారు పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి రెవిన్యూ సదస్సులలో వచ్చిన దరఖాస్తుల సమస్యలను పరిష్కరించకపోవడం కాంగ్రెస్ పార్టీ అసమర్థత అని వారు వ్యంగంగా విమర్శించారు. గృహ నిర్మాణ పథకంలో అర్హులైన లబ్ధిదారులందరికీ వెంటనే గృహాలు మంజూరు చేయాలని వారు డిమాండ్ చేశారు. రక్షణమే రైతాంగ సంవత్సరం పరిష్కరించాలని వారు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బిజెపి కార్యదర్శి నాగ సురేందర్ రెడ్డి. భీమిరెడ్డి బాలకృష్ణారెడ్డి, కొప్పుల మధుసూదన్ రెడ్డి మాదిరాజు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# గోపాలకుంట చెరువు పూడిక స్మశాన వాటిక శుభ్రత



**కల్లూరు మార్చి 17 ప్రజా జ్యోతి**మంగళవారం కల్లూరు మున్సిపాలిటీ 20వ వార్డులో గల గోపాలకుంట చెరువులోకి కల్లూరు పట్టణంలోని ప్రధాన రహదారి మరియు పుల్లయ్య బంజర్ రోడ్డు వెంపటికల హోటల్స్, హాస్పిటల్స్ మరియు ప్రజలు ఇంటి అవసరా ల నిమిత్తం వాడుకునే వేస్ట్ వాటర్ మొత్తం డ్రైనేజీ మార్గం ద్వారా గోపాలకుంట చెరువు లోకి రావడంతో, చెరువు మట్టి, బురదతో పూడుకుపోయింది. దీంతో కల్లూరు మున్సిపాలిటీ చైర్మన్ ధరావత్ మోహన్ నాయక్ సహకారంతో 20వ వార్డు కౌన్సిలర్ గుండ్ల పుల్లారావు ఆధ్వర్యంలో జెసిబి ద్వారా పూడిక చేయించారు. అలాగే కల్లూరు గౌడ స్మశాన వాటికలోని కంచె మరి యు పిచ్చి మొక్కలను తీయించారు. ఈ కార్యక్రమంలో 20వ వార్డు కౌన్సిలర్ గుండ్ల పుల్లారావు, నాయకులు గుండ్ల రవీంద్ర, ముత్యాల శ్రీను, బొడ్డు తిరుపతిరావు, బొల్లం ఉపేందర్ గౌడ్ పాల్గొన్నారు.